వసంతనగర్ కాలనీలో సీజ్ చేసిన ప్లాట్ నంబర్ 263లో అక్రమ నిర్మాణం.. సీజ్‌ను తొలగించిన తర్వాత

వసంతనగర్ కాలనీలో సీజ్ చేసిన ప్లాట్ నంబర్ 520లో అక్రమ నిర్మాణం.. సీజ్‌ను తొలగించిన తర్వాత

వసంతనగర్ కాలనీలో సీజ్ చేసిన ప్లాట్ నంబర్ 710లో అక్రమ నిర్మాణం.. సీజ్‌ను తొలగించిన తర్వాత

ఆగని అక్రమ నిర్మాణాలు

- వసంతనగర్ కాలనీలో అనుమతులకు మించి నిర్మాణాలు
- సీజ్ చేసిన అధికారులు
- లెక్కచేయని ఆక్రమణదారులు
- యథావిధిగా కొనసాగుతున్న నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 20: మూసాపేట సర్కిల్‌లో జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. జీహెచ్‌ఎంసీ నుంచి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ... అడ్డు చెప్పిన అధికారులకు మూటలు అప్పగించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలను పూర్తి చేయడం కేపీహెచ్‌బీ కాలనీలో ఆనవాయితీగా మారింది. గతంలో నిబంధనలు విరుద్ధంగా నిర్మించిన భవనాలను కూల్చివేసే టౌన్ ప్లానింగ్ అధికారులు.. తాజాగా సీజ్‌ంగ్ మంత్రాన్ని ఎంచుకున్నారు. అక్రమ నిర్మాణాలను పునాదుల దశలోనే గుర్తించి.. చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం.. నిర్మాణం పూర్తయ్యేవరకు కాలయాపన చేస్తున్నారు. అప్పటిలోగా ఆ నిర్మాణంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే మొక్కుబడిగా నోటీసులు జారీచేసి.. చర్యలు తీసుకున్నామని ఉన్నతాధికారులకు సమాదానం చెబుతున్నారు. తీరా ఆ అక్రమ నిర్మానం పూర్తయిన తర్వాత భవనం సీజింగ్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారు. స్థానికుల నుంచి ఫిర్యాదు రాగానే ఆ నిర్మాణాలు చేస్తున్న వారితో బేరసారాలు మాట్లాడుకుని.. వారికి పూర్తిగా సహకారాన్ని అందిస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లగానే.. ఆ నిర్మాణాల గురించి తమకు ఏమి తెలియదు అన్నట్లు నటిస్తూ.. ఆ భవనాలకు నోటీసులు జారీ చేశామని, సీజ్ చేశామని చెబుతున్నారు. జీహెచ్‌ఎంసీ నుంచి నోటీసులు జారీ చేసిన... అక్రమంగా నిర్మిస్తున్న భవనాలను సీజ్ చేసిన.. నిర్మాణదారులు వెనక్కి తగ్గేదేలేంటున్నారు. నోటీసలు జారీ చేసిన, భవనాలను సీజ్ చేసిన తర్వత కూడా ఆ భవనాల్లో నిర్మాణ పనులు నిర్మాణ పనులు కొనసాగుతున్న జీహెచ్ ఎంసీ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. తాజాగా... గురువారం వసంతనగర్ కాలనీలో నాలుగు బిల్డింగ్‌లను సీజ్ చేయగా.. అందులో మూడు బిల్డింగ్‌లకు చెందిన భవన నిర్మాణదారులు.. మరునాడే(శుక్రవారం) సీజ్‌ను తొలగించి.. యథేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగించడంపై పలు అనుమానాలు రేకిత్తిస్తున్నాయి. ఒక్క రోజు కూడా ఆగకుండా ఆ భవనాల సీజ్‌ను తొలగించి పనులు కొనసాగించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భవనాల సీజ్ తీయడం ఎలా సాధ్యమైందని స్థానికులు ప్రశ్నిస్తే... జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడుకున్నామనని, వారికి చేరాల్సినవి చేరాయని, మా నిర్మాణాలను ఎవరు అడ్డుకోలేరని సమాదానం చెప్పడం కాలనీలో చర్చి న్యాంశంగా మారింది. నిబంధనలు తుంగలో తొక్కుతూ.. ఆదేశాలను యథేచ్ఛగా ఉల్లంగిస్తున్నా.. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీహెచ్‌ఎంసీ చట్టాలు.. నిబంధనలు పాటించడానికా... లేకా... కాగితాలలో చూడటానికా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో విఫలమవుతన్నా.. జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు తీరుపై పలు విమర్శలు చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అండ దండలు ఉంటే.. ఎలాంటి భవనాన్ని నిర్మించవచ్చని, నిబంధనలు పాటించకున్నా ఏమి కాదని.. ఈ సంఘటన స్పష్టం చేస్తుంది.

క్రిమినల్ కేసు నమోదు చేస్తాం..

వసంతనగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ సీజ్‌ను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. కాలనీలో నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తున్న నాలుగు బిల్డింగ్‌లను సీజ్ చేయడం జరిగింది. కానీ... మరుసటి రోజునే ఆ సీజ్‌ను తొలగించి, నిర్మాణ పనులను సాగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడాను. సీజ్ తొలగించి పనులు చేస్తున్న భవన నిర్మాణ యజమానులపై చట్టప్రకారం... క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. సర్కిల్ పరిధిలో అనుమతుల మేరకు భవనాలను నిర్మించాలని, లేకుంటే చర్యలు తప్పవని మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణ తెలిపారు.

– డీసీ వంశీకృష్ణ

మూసాపేట చైతన్యబస్తీలో నూతన పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

మూసాపేట, డిసెంబర్20: కూకట్‌పల్లి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం మూసాపేట డివిజన్ పరిధి చైతన్య బస్తీలోని గౌతమ్ స్కూల్ వద్ద రూ.35లక్షల అంచన వ్యయంతో నూతన తాగునీటి పైపులైన్ పనులకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్లను అభివృద్ధి చేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, తిరుపతి, అయిలయ్య యాదవ్, శ్రీనివాస్, బాబురావు, వెంకటస్వామి, అరుణ్, కృష్ణ, వీరచారి తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

కొండాపూర్, డిసెంబర్ 20: శిల్పారామంలో కొనసాగుతున్న ఆలిండియా క్రాఫ్ట్ మేళాలో భాగంగా పలువురు కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా శుక్రవారం శ్రీనారాయణీ నాట్యాలయ గురువులు సంతోష్ కుమార్ తమాంగ్ శిష్య బృందం భరతనాట్య నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పుష్పాంజలి, నటేశకౌతం, శబ్దం, కీర్తన, తుంగ తరంగ గంగే, నట్టానం అదినార్, క్షేత్రియ పదం, తిల్లాన అంశాలను ప్రదర్శించగా, జార్జియా – అట్లాంటా నుంచి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి పుష్యమి లంక తన నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం పర్ణిక మాన్య తన శిష్య బృందంతో కలిసి ఆలపించిన సంగీత స్వర జారీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

బాలానగర్‌లో ముదిరాజ్ జెండా పండుగ

బాలానగర్, డిసెంబర్ 20 : బాలానగర్‌లో ముదిరాజుల జెండా పండుగ ఘనంగా జరిగింది. శుక్రవారం బాలానగర్ మీ సేవా సమీపంలోని ముదిరాజ్‌బస్తీలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రవిముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ జెండా పండుగకు ముదిరాజ్ బందువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింగ్ రాము ముదిరాజ్ ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం రవిముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం చైర్మన్ సుదర్శన్ ముదిరాజ్, ఇన్‌చార్జి గడ్డమీది రాజు ముదిరాజ్, అధ్యక్షుడు పిట్ల రాజు ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పుప్పాల తిరుపతయ్య ముదిరాజ్, నాయకులు పంజా రాంచందర్ ముదిరాజ్, విజయ్‌కుమార్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్, ఆకుల నరేందర్ ముదిరాజ్, తులసీ ముదిరాజ్, శ్రీలత ముదిరాజ్‌లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

దుండిగల్, డిసెంబర్ 20: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన లింగయ్య(36) గురువారం సూరారం వెంకట్రాంనగర్‌లోని కృష్ణ చైతన్య బాయ్స్ హాస్టల్‌లో ఒక్కరోజు ఉంటానంటూ గదిని కిరాయికి తీసుకున్నాడు. అయితే అద్దెడబ్బులు తర్వాత ఇస్తానంటూ చెప్పడంతో శుక్రవారం ఉదయం లింగయ్య వద్ద కిరాయిడబ్బులు తీసుకునేందుకు వెళ్లిన నిర్వాహకుడికి లింగయ్య విగత జీవిగా బెడ్‌పై ఉండటం చూసి భయాందోళనకుగురయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న పోలీసులకు మృతుడివద్ద కేవలం డ్రైవింగ్‌లైసెన్స్ మాత్రమే లభించింది. దాని ఆధారంగా మృతుడిని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన లింగయ్యగా గుర్తించారు. అయితే లింగయ్య అధికంగా మద్యం సేవించడం కారణంగా మరణించాడా...? మరేదైనా జరిగి ఉంటుందా...? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మృతదేహాన్ని గాంధీ వైద్యశాలకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that, my client Sri.Lingannagari Srinivas Reddy and Smt. Lingannagari Jaya intend to enter into Agreement of sale with Smt. Surayya Sultana W/o. Sri. Mohd. Afzal to purchase part and parcel of Shop bearing No.5 (in stilt floor) with builtup area of 282 Sq.feet along with undivided share of land admeasuring 5.0 Sq.yds., (out of 775 sq.yds.,) on Plot No.37 & 38 in Survey No.45, situated at Old Bowenpally Village, GHMC Kukatpally Circle, Balanagar Mandal,Medchal-Malkajgiri District-TS. If any person(s) or authorities having any objection, rights, title or whatsoever in respect of said property transaction,may contact the undersigned with the supported documents in writing, within 7 days from the date of this public notice and any claims made thereafter will not be entertained and deemed to be waived-off and my client proceed for registration.

Sd/- MARRI NARENDER REDDY,
B.A.B.L(Spl),PG-Cyber Law, Advocate
Office:H.No.293,(New No.1-3-316/293),
Comsary Bazar, New Bowenpally,
Secunderabad Cantonment-11 ,
Ph:9394759735

మద్యం మత్తులో నాలాలో పడి యువకుడి మృతి

రాజు(ఫైల్)

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20: మద్యం మత్తులో నాలాలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జీడిమెట్ల జయరాంనగర్ కాలనీకి చెందిన కుమ్మరి రాజు(27) గ్యాస్ కంపెనీలో రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. ఈనెల 19వ తేదీ రాత్రి ఇంట్లో నుంచి 10 గంటలకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఎప్పటి మాదిరిగానే వస్తాడని కుటుంబసభ్యులు భావించారు. కాగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో కుత్బుల్లాపూర్‌కు వెళ్లే దారిలో ఉన్న లిక్కర్ మార్ట్ సమీపంలో ఉన్న చిన్న నాలాలో పడి ఉండటాన్ని స్థానికులు గమనించి మృతుడి సోదరుడు సంతోష్‌కు ఫోన్ చేసి తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు నాలా వద్దకు వెళ్లి చూడగా రాజుగా తేలింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా, మృతుడు రాజు మద్యానికి బానిస కావడం పట్ల నిత్యం మద్యం మత్తులో ఉండేవాడని, దీని కారణంగా నాలాలో పడి మృతి చెంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మియాపూర్, డిసెంబర్ 20: మియాపూర్ ఆర్‌టీసీ డిపో-2 పరిధిలో శనివారం డయల్ యువర్ ఆర్‌టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం వెంకటేశం శుక్రవారం తెలిపారు. మియాపూర్, బాచుపల్లి, మల్లంపేట్, నిజాంపేట సహా పరిసర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఆర్‌టీసీ సేవలపై ఫిర్యాదులతో పాటు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు సూచనలు అందించాలని కోరారు. ఉదయం 11-12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు, చరవాణి 99592 26420లో సలహాలను తెలపాలన్నారు.

లిఫ్ట్ వైర్ తెగి.. గాయాలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20: లిఫ్ట్ వైర్ తెగి పడిన ఘటనలో పలువురు గాయాల పాలైన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరువుకు చెందిన సందీప్ కుమావత్ (22), స్నేహితుడు హరి కృష్ణ, మరో ఇద్దరు స్నేహితులతో కలిసి డిసెంబర్ 19 రాత్రి 1 గంట సమయంలో గచ్చిబౌలి డీఎల్ఎఫ్ రోడ్డులోని క్లౌడ్ కిచెన్ రెస్టారెంట్‌కు వెళ్లారు. ఆరో అంతస్తుకు వెళ్తుండగా ఐదో అంతస్తులో మరికొంత మంది లిఫ్ట్‌లోకి ఎక్కారు. దీంతో వైర్ తెగి ఒక్కసారిగా లిఫ్ట్ కింద పడిపోయింది. దీంతో సందీప్ కుడి కాలు ఫ్రాక్చర్ కాగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. లిఫ్ట్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకుందని, బాధితుడి తండ్రి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్పొరేటర్ సబీహాబేగంకు సమస్యలు వివరిస్తున్న కాలనీవాసులు

అరకొర నీటి సరఫరాతో ఇబ్బందులు

అల్లాపూర్, డిసెంబర్ 20: డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో అరకొర తాగునీటి సరఫరాతో పాటు పలు సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందుల పడుతున్నారని ఆ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లుశ్రీనివాస్ శుక్రవారం కార్పొరేటర్ సబీహాబేగంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జల మండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే తాగునీటి సమస్య పరిష్కారించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వావనమూర్తి తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

దుండిగల్, డిసెంబర్ 20: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించి రాజ్యసభలో కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను బేషరుతుగా వెంటనే ఉపసంహరించుకోవాలని బాచుపల్లి మండలం, సీపీఐ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఆశీ యాదయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట్‌లోని ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్‌షాను మంత్రి మండలి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నియంతృత్వ పాలనకు నిదర్శనం

మియాపూర్, డిసెంబర్ 20: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ నియంతృత్వ పాలనకు నిదర్శమని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసీపీఐయూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం శుక్రవారం మియాపూర్ ఎంఏనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. బీజేపీ ఫాసిస్టు ధోరణితో వ్యవహరిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, సుధాకర్, తుడుం అనీల్‌కుమార్, కళావతి, భాగ్యమ్మ, మురళి, దశరథ్ నాయక్, దానయ్య, కుమార్, విమల పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం

కొండాపూర్, డిసెంబర్ 20: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం చందానగర్‌లోని ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. శేరిలింగంపల్లి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన అమిత్‌షా అది రాసిన మహనీయుడిని అవమానకరంగా మాట్లాడటం అంటే రాజ్యాంగాన్ని అవమానపరచడమే అన్నారు. బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఆయనను పదవి నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికి అంబేద్కర్ దేవుడని, అంతటి మహనీయుడి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస్, వెంకటేశ్, రాజు, శోభన్, కవిరాజు, సూర్య, కృష్ణ, వరుణ్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

చందానగర్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నేతలు

కోల్‌కత్తలో కొనసాగుతున్న 39వ ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్‌లో గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కి) ఏర్పాటు చేసిన స్టాల్‌ను శుక్రవారం వెస్ట్ బెంగాల్ మంత్రి అరూప్ బిస్వాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. – శేరిలింగంపల్లి

జగద్గిరిగుట్ట వార్డు కార్యాలయం సమీపంలో మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఉప కమిషనర్ మల్లయ్య, కార్పొరేటర్ జగన్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.
– జగద్గిరిగుట్ట, డిసెంబర్ 20

ఇన్‌కాయిస్‌ను సందర్శించిన యునెస్కో జర్నలిస్టుల బృందం

దుండిగల్, డిసెంబర్ 20: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ సమీపంలోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం(ఇన్‌కాయిస్)ను శుక్రవారం యునెస్కో జర్నలిస్టుల బృందం సందర్శించింది. ప్రపంచవ్యాప్తంగా సునామి ఏర్పడి 20 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా యునెస్కో జర్నలిస్టుల బృందం ఇన్‌కాయిస్‌ను సందర్శించడంతో పాటు సునామి హెచ్చరికల కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌కాయిస్‌లోని ల్యాబ్‌లను సందర్శించడంతో పాటు సునామి సంభవించే సమయాన్ని ముందుగానే ఎలా గుర్తిస్తారు...? వాటిని తీరప్రాంత ప్రజలకు ఏ విధంగా చేరవేస్తారు..? ఇప్పటి వరకు ఎన్నింటిని గుర్తించి, మానవులను విపత్తుల నుంచి కాపాడారనే విషయాలను ఇన్‌కాయిస్ ప్రతినిధుల నుంచి అడిగి తెలుసుకునానరు. కాగా శనివారం ఉదయం యునెస్కో జర్నలిస్టుల బృందం ఒడిశాకు వెళ్లి అక్కడి తీరప్రాంతంలోని సుమారు 100 గ్రామాల ప్రజల స్థితిగతులు తెలుసుకోనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

గో సంరక్షణ కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అయ్యప్ప దీక్షపరుడు బాలకృష్ణ పాదయాత్ర చేపట్టడం హర్షణీయమని.. శుక్రవారం పాదయాత్ర ఫతేనగర్ చేరుకున్నందున ఫతేనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మూర్తి, ఉపేందర్, సోమేశ్, సుధీర్, శేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, బాలరాజు, విజయ్, రవితో పాటు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు. – బాలానగర్, డిసెంబర్ 20